# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

**బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)**

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.**

సర్క్యులర్ నెం.23/2025 **తేది.22-10-2025**

**డియర్ కామ్రేడ్స్.**

ఎట్టకేలకు 7 సం॥ల తర్వాత 3వ వేజ్ రివిజన్ తేది. 08-10-2025న జరిగినది. ఇది సజావుగా జరగడానికి సహకరించిన వారందరికీ సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నది. దీనిలోని ముఖ్యాంశాలను గుర్తించి మీగతా వారికి కూడా తెలియజేయాలని కోరుచున్నాను. 2018 సం౹లో మొదటి వేజ్ రివిజన్ సమావేశము జరిగింది. ఆ తరువాత 14 సమావేశాలు జరిగినాయి. దీనికి ముఖ్య కారణం ఎ.య.ఎ.బి. తరపున తేది. 03-12-2017న ఒక రోజు సమ్మెకు పిలుపునీయగా అప్పటి కేంద్ర మంత్రి గారైన శ్రీ మనోజ్ సిన్హాగారు డి.ఒ.టి. సెక్రటరీ గారికి ఉత్తరం ద్వారా తెలియజేసి బి.ఎస్.ఎన్.ఎల్.లో 3వ వేజ్ రివిజన్ పై చర్యలు తీసుకోమని సూచించారు. దాని పరిణామమే ముగ్గురు చైర్మన్లు మారగా చివరిగా శ్రీ రాజీవ్ సోని గారి అధ్యక్షతన వేజ్ రివిజన్ ముగిసింది. వారికి ధన్యవాదములు. కానీ చాలా రోజుల తర్వాత సమావేశాలు జరగలేదు. దానికి ఎ.యు.ఎ.బి. నాయకులు 2019 ఫిబ్రవరి 18, 19, 20 తేదీలలో సం॥లో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మూడు రోజుల ధర్నా జరిపారు. దాని తర్వాత వేజ్ రివిజన్ పై చర్చలు కొంత ముమ్మరంగా జరిగినవి. మేనేజ్‌మెంట్‌కు యూనియన్ నాయకులు సూచించిన స్కేల్స్‌పై 4 దఫాలుగా (డిసెంబర్ 2021, నవంబర్ 2022, మార్చి 2024 & ఫిబ్రవరి 2025)న సుదీర్ఘంగా చర్చలు జరిగినవి. దీనిలో మేనేజ్‌మెంట్ 10వ సమావేశంలోనే నవంబర్ 2022న సూచించిన స్కేల్స్ మాత్రమే ఇవ్వగలమని మరియు ఫిట్‌మెంట్ పి.ఆర్.సి. వచ్చిన తరువాత తెలియజేస్తామని చెప్పారు. కానీ మనం స్కేల్లలో కొంచెం అభివృద్ధి కావాలని ఎంత ప్రయత్నించినా మేనేజ్‌మెంట్ ససేమిరా ఒప్పుకోలేదు. **కారణం వారు పెన్షన్ రివిజన్ కేసులో నవంబర్ 22 స్కేల్సును సంతకాలు లేకుండా డి.ఒ.టి.కి పంపించారు. తర్వాత వాటిని మార్చడం వీలుకాదని చెప్పారు. ఇది జరిగిన కథ.** ఈ వేజ్ రివిజన్ తేది. 08-10-2025 నుండి అమల్లోకి వస్తుంది. మరియు తేది. 31-12-2016న డ్యూటీలో వున్న వారికి వర్తిస్తుంది. ఇంక్రిమెంటు, అలవెన్స్‌లలో ఎలాంటి మార్పు లేదు. వీటిపై ఒక కమిటీని వేశారు. కమిటీ తీర్పు వచ్చిన తర్వాత విషయం తెలియగలదు. హెచ్.ఆర్.ఎ. విషయంలో బోర్డు నిర్ణయిస్తుందని చెప్పారు. ఇందులో రెండు ముఖ్యమైన సమస్యలు ఒక కొలిక్కి వచ్చాయి. (1) 2027 లో జరిగే వేజ్ రివిజన్‌కు తేది. 08-10-2025న నిర్ణయించిన స్కేల్లు కొలబద్ధత కాదు. కంపెనీ యొక్క పరిస్థితి, మరియు యూనియన్ల పోరాట పటిమపై కొత్త స్కేల్స్ నిర్ణయించబడును. (2) పే ఫిక్సేషన్ తరువాత ఎవరికైనా తక్కువగా వేతనం వచ్చినచో మరియు అనామలీస్ వచ్చినచో వాటిని పర్సనల్ పే గా ఇస్తూ సర్దుబాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్సనల్ పే భవిష్యత్తులో వచ్చు ఇంక్రిమెంట్లలో సరి చేయగలరు.

బి.ఎస్.ఎన్.ఎల్.లో 3 రకాలుగా పేమెంట్లు జరుగుచున్నాయి. (1) ఐ.టి.ఎస్. వారికి కేంద్ర ప్రభుత్వ స్కేల్ల ఆదారంగా పేమెంట్ జరుగుచున్నది. (2) బి.ఎస్.ఎన్.ఎల్.లోని ఎగ్జిక్యూటీవ్‌లకు డి.పి.ఇ. గైడ్‌లైన్స్ ప్రకారం స్కేల్స్ రూపొందిస్తారు. దాని కారణంగా బి.ఎస్.ఎన్.ఎల్.లో ఎగ్జిక్యూటీవ్ స్కేల్స్ 15% ఫిట్‌మెంట్‌తో 2 సం॥ల క్రితమే డి.ఒ.టి. ఆమోదానికి పంపించారు. కానీ అది ఇంత వరకు సెటిల్ కాలేదు.

వేజ్ అగ్రిమెంట్ తర్వాత పి.ఆర్.సి. వారికి ఇచ్చే ఫిట్‌మెంట్ ప్రకారమే వేజ్ రివిజన్ జరుగుతుంది. ఇది డి.ఒ.టి. అనగా కేంద్ర ప్రభుత్వంపై ఆదారపడి వున్నది. ఇది ఆర్థిక పరిస్థితికి సంబంధం కనుక అఫోర్డెబులిటీ క్లాజ్ రిలాక్సేషన్ గురించి క్యాబినెట్‌కు వెళ్ళగలదు. వేజ్ అగ్రిమెంట్ తర్వాత బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ కమిటీ మరియు బి.ఎస్.ఎన్.ఎల్.

బోర్డుల అనుమతి తరువాత డి.ఒ.టి.కి వెళ్ళగలదు. దానికి ఎంత టైం పడుతుంది అని చెప్పలేము. ప్రభుత్వం అనుకుంటే నెల రోజులలో పూర్తి కాగలదు, లేనిచో ఆలస్యమగును.

ఇవన్నీయూ తెలుసుకోకుండా వాట్స్‌ప్‌లలో ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు వ్రాసుకుంటారు, అది మంచి పరిణామం కాదు. బాధ్యతగల యూనియన్‌గా మనం వాస్తవాలను అందరికి తెలియజేయాలి. మన యూనియన్ గుర్తింపు తేది. 16-10-2025కు ముగియనున్నది. కావున జాగ్రత్తగా పోకడలకు పోకుండా మన నాయకులు వేజ్ అగ్రిమెంట్‌ను తేది. 08-10-2025న పూర్తి చేసారు.

కానీ కొందరు పెద్ద మనుషులు అసలు బి.ఎస్.ఎన్.ఎల్.లో వేజ్ రివిజన్ జరగనే జరగదని కరాకండీగా చెప్పారు. మరి కొందరు 2026లో అగ్రిమెంట్ జరుగునని ప్రచారం చేశారు. మరియు ఇప్పుడు వారు ఏమి ప్రచారం చేస్తారో చూడాలి.

**ఐ.ఆర్.ఎస్.పై ఎలాంటి సమాచారం లేదు. కావున అనవసరంగా రాద్ధాంతం చేయవద్దని మనవి.**

2) మన ఆల్ ఇండియా యూనియన్ మాజీ అధ్యక్షులు అయిన కా॥ ఇస్లాం అహ్మద్ గారు తేది. 14-09-2025 న మరణించినారు. అప్పుడు వారి వయస్సు 82 సం॥లు, వీరు 2000 సం॥లో బి.ఎస్.ఎన్.ఎల్. ఏర్పడిన తర్వాత ఎన్.ఎఫ్.టి.కి వచ్చి సేవలందించారు. చివరిగా తేది.12-09-2025న కూడా ఆఫీస్‌లోపనిచేశారు. యూనియన్ గుర్తింపు విషయంలో వారుచేసిన సేవలు మరువరానివి. వారి మృతికి తెలంగాణ సర్కిల్ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది.

3) పెన్షన్ కంట్రిబ్యూషన్ మాగ్జిమమ్ మీద కాకుండా మినిమంపై చేయాలని తేది. 09-09-2025న ఆర్డర్ వచ్చింది. ఇది తేది. 01-09-2025 నుండి వర్తిస్తుంది. దీనికి ఎన్.ఎఫ్.టి.ఇ. చేసిన సేవ మరవరానిది. కానీ కొందరు కాకమ్మ కథలు చెప్పుచూ తప్పుడు సమాచారం ఇస్తున్నారు జాగ్రత్త.

4) తేది. 01-10-2025 నుండి 6.2% ఐ.డి.ఎ. పెరిగింది. అంటే 227.1 + 6.2 = 233.3% తేది. 01-10-2025 నుండి అమలులోనికి వస్తుంది. ఆర్డర్స్ రావలసి వున్నవి.

5) 10వ మెంబర్‌షిప్ వెరిఫికేషన్ గూర్చి మేనేజ్‌మెంట్ యూనియన్ల నిర్ణయాన్ని తెలియజేయాలని చెబుతూ ఇప్పుడున్న రికగ్నైజేషన్‌ను తేది.16-01-2026 వరకు పొడిగించింది. చెక్‌ఆఫ్ సిస్టమ్‌లో చేయాలా లేదా సీక్రెట్ బ్యాలెట్‌లో చేయాలా అనేది నిర్ణయించిన తర్వాత వెరిఫికేషన్‌పై ఒక అవగాహన వస్తుంది.

6) ట్రాన్స్‌ఫర్ పాలసీ చివరి స్టేజ్‌లో వున్నది. సి.ఎం.డి. గారి అప్రూవల్ గురించి 2 నెలల నుండి పెండింగులో వున్నది. వారు అప్రూవల్ ఇచ్చిన తరువాతనే ట్రాన్స్‌ఫర్ పాలసీపై వివరాలు తెలియజేయగలరు.

7) జె.ఇ. నుండి జె.టి.ఒ. పరీక్ష గూర్చి తేది. 09-09-2025న నోటిఫికేషన్ ఇచ్చారు. దేశం మొత్తంలో 20 సర్కిళ్ళలో 267 ఖాళీలు వున్నాయి (ఒ.సి.-70, ఎస్సీ- 124, ఎస్.టి.- 73). పి.డబ్ల్యూ.డి.లో -2 ఖాళీలు వున్నాయి. **మన తెలంగాణాలో ఖాళీలు- 2. (ఒ.సి.-1, ఎస్సీ -1).**

8) ఆర్.జె.సి. సమావేశం తరువాత మినిట్స్ అన్ని జిల్లాల కార్యదర్శులకు పంపించినాము. కావున వాటి పరిస్థితిపై సర్కిల్ యూనియన్‌కు జిల్లా కార్యదర్శులు తెలియజేయాలని విజ్ఞప్తి.

భవదీయుడు,

ఎ. రాజమౌళి

**(కా॥ ఎ. రాజమౌళి)**
సర్కిల్ కార్యదర్శి,
ఎన్.ఎఫ్.టి.ఇ.తెలంగాణ